విలేకరులు కావలెను
ఆంధ్ర తెలంగాణ రెండు తెలుగు రాష్ట్రాలలో
జిల్లాల వారీగా స్టాప్ రిపోర్టర్స్, మండల
రిపోర్టర్, కంట్రిబ్యూటర్స్, యాడ్ ఎగ్జిక్యూటివ్స్, కావలెను
తెలుగు భాషపై అవగాహన, వార్తలు రాయగల సత్తా
ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
MOBILE : 8886090199, 9885211993,

అనంత ప్రభ
తెలుగు దిన పత్రిక
అనంతపురం శ్రీ సత్యసాయి 5
మంగళవారం 28 అక్టోబర్ 2025



## బేగార్లపల్లిలో ఎమ్మెల్యేల ఎంపీల, ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు,గుండుమల తిప్పేస్వామి చేతుల మీదుగా

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, జగ్జీవన్ రామ్ విగ్రహ ప్రతిష్టాపన

మడకశిర, అక్టోబర్ 27 (అనంత ప్రభ)
మడకశిర పట్టణం బేగార్లపల్లి లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మరియు బాబు జగజీవన్ రామ్ గార్ల విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో దేశ చరిత్రలో ఎక్కడ లేని విధంగా రాష్ట్రంలోని 14 మంది ప్రజా ప్రతినిధులు మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు
టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులుమాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి చిత్తూరు పార్లమెంట్ సభ్యులు
దగ్గుమల ప్రసాద్ రావు హిందూపురం పార్లమెంట్ సభ్యులు బి.కె పార్థసారథి, నందిగామ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్యరైల్వే కోడూరు విప్ ఎమ్మెల్యే అరవ శ్రీధర్ ,పామూరు ఎమ్మెల్యే అసెంబ్లీ ఎస్సీ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ కుమార్ రాజా శ్రీకాకుళం ఎమ్మెల్సీ గ్రీష్మ ,పార్వతిపురం ఎమ్మెల్యే భువనేలా విజయ్ చంద్రగారు పూతలపట్టు ఎమ్మెల్యే కొండ్రు మురళి మోహన్ ,చింతలపూడి ఎమ్మెల్యే సొంగ రోషన్గారు కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి నంది కొట్కూరు ఎమ్మెల్యే జయసూర్యగారు, సూళ్లూరుపేట ఎమ్మెల్యే నలవల్ల విజయశ్రీ పాల్గొన్నారు,



డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ బాబు జగజీవన్ రామ్ గార్ల విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం ఇంత అద్భుతంగా రాష్ట్రంలో ఉన్నటువంటి సహచర శాసనసభ్యులు గౌరవ ఎంపీలు ఈ వేదికకు రావడం హర్షం వ్యక్తం చేస్తూ, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అనే వ్యక్తి భారతదేశంలో పుట్టి ఉండి ఉండకపోయుంటే ఈ దేశం లో పవిత్రమైన గ్రంథం భారత రాజ్యాంగం కులాలు మతాలు ప్రాంతాలకతీతంగా సమాన హక్కుల్ని ఇచ్చినటువంటి వ్యక్తి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్, అన్ని గ్రంథాలకు కలిసి మొక్కాల్సిన ఏకైక గ్రంథం భారత రాజ్యాంగం అందరి తలరాతలు మార్చింది భారత రాజ్యాంగం అటువంటి మహనీయుని విగ్రహం ఈరోజు ఆవిష్కరించడం అదేవిధంగా వివక్షను అనిచివేసే విధంగా నవ సమాజం కోసం చిన్నప్పటి నుంచి పోరాటం చేసి దేశ స్వతంత్రం కోసం పోరాటం చేసి ఇప్పటికి ప్రపంచంలో ఆయన రికార్డును బద్దలు కొట్టే బ్రతికున్నంత కాలం కేంద్రమంత్రి పార్లమెంట్ సభ్యులు బాబు జగజీవన్ రామ్ గారి రికార్డును ప్రపంచంలో ఎవరు అధిగమించలేరు.

ఎంపీగా మొదటి సంవత్సరంలోనే కేంద్రమంత్రిగా భారత ఉప ప్రధానిగా పనిచేసే ఆరోజు ఉన్నటువంటి కాంగ్రెస్ పార్టీ కుట్రకు ప్రధానమంత్రి కాకుండా చేసినటువంటి పరిస్థితి, అంబేద్కర్ గారు బాబు జగజీవన్ రామ్ గారి దళిత సమాజం అన్ని గ్రామాల్లో ఏర్పాటు చేయాలి వారి యొక్క చరిత్రను భావితరాలకు చెప్పాలంటే విగ్రహాలు ఆవిష్కరించాలి. ఒక్కొక్క మహనీయుడు వారి జీవితాలను త్యాగం చేసి జీవితకాలం పోరాటం చేసి కష్టాలు కన్నీళ్లు అనుభవించి వారి కుటుంబం కోసం కాకుండా ఈ దేశం కోసం ఈ దేశ ప్రజల కోసం వివక్ష అనిచివేత అనుభవించే వారి కోసం వారి జీవితాలను త్యాగం చేసిన వ్యక్తి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారు. అలాంటి మహనీయుల విగ్రహం ఒక ప్రాంతంలో ప్రతిష్టిస్తున్నాము అంటే ఇక్కడ చైతన్యవంతులు ఉన్నారని అర్థం, ప్రశ్నించే తత్వం ఉందని అర్థం గ్రామాలలో కులాలు మతాలకు అతీతంగా పండుగ వాతావరణం లో ఏర్పాటు చేశారు ఈ గ్రామ ప్రజలు,

మహిళల కోసం బీసీల కోసం అనగారిన వర్గాల కోసం పరితపించిన వ్యక్తి మనందరి హక్కులను భారత రాజ్యాంగంలో పొందపరచిన వ్యక్తి ఇంతమంది శాసనసభ్యులయం ఎంపీలయం శాసనమండలి సభ్యులయ్యామంటే డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి భిక్ష ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి ఆశీస్సులు తప్ప ప్రజలు ఆశీస్సులు ఇచ్చి మాకు అర్హత కలిగించిన దేవుడు అంబేద్కర్ అయితే మాకు అవకాశం కల్పించిన దేవుడు చంద్రబాబు నాయుడు గారు.
నందమూరి తారక రామారావు గారు పార్టీని ఏర్పాటు చేస్తే మీకు స్ఫూర్తి ఎవరని అడిగితే డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆయన స్ఫూర్తితో తెలుగుదేశం పార్టీని ఏర్పాటు చేస్తున్నామని తెలిపిన వ్యక్తి స్వర్గీయ నందమూరి తారక రామారావు గారు.
పార్టీ పెట్టిన తర్వాత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో అనేక రుగ్మతలు తెలంగాణలో పటేల్ పట్వారి వ్యవస్థ కాలుముక్త బాంచదు వంటి నీచ సంస్కృతినీ చెప్పులు చేత్తో పట్టుకొని దొరల ముందు పోయే నీచ సంస్కృతిని కూకటివేళ్లతో సహా పెక్కిలించింది అన్న నందమూరి తారక రామారావు గారు.

డాక్టర్ సుధాకర్ అడిగిన పాపానికి రోడ్డుమీద కొట్టి చంపింది జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఎమ్మెల్సీ అనంత బాబు దళిత డ్రైవర్ను చంపి డోర్ డెలివరీ చేస్తే పార్టీ నుండి ఎటువంటి చర్య తీసుకోకుండా ఇప్పటికే ఎమ్మెల్సీగా కొని సాగిస్తున్న వ్యక్తి జగన్మోహన్ రెడ్డి తెలుగుదేశం పార్టీ దళిత సంక్షేమం బీసీల సంక్షేమం అంబేద్కర్ గారి ఆశయాలు కానీ బాబు జగజీవన్ రామ్ గారి ఆశయాలు గాని లేదా జ్యోతిరావు పూలే ఆశయాలతో పనిచేసే పార్టీ తెలుగుదేశం పార్టీ గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు , గారని తెలియజేశారు.
ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఒక్కలిక కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మీనారాయణ, రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి, మున్సిపల్ చైర్మన్, మండల కన్వీనర్లు సింగల్ విండో అధ్యక్షులు అన్ని అనుబంధ కమిటీ నాయకులు డైరెక్టర్లు, జనసేన బిజెపి టిడిపి టిడిపి నాయకులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది.

## ఒంటరిగా గెలిచి ఒకటై పోరాడుతున్న సర్పంచ్

- గట్టి పట్టుదల, వరించిన పదవి
- 2021 నుండి నేటి వరకు గ్రామ అభివృద్ధి లక్ష్యం
- మేజర్ పంచాయతీకి తనదైన శైలిలో ప్రజాసేవ

కూడేరు, అక్టోబర్ 27 (అనంత ప్రభ)
కూడేరు మండల మేజర్ పంచాయతీ సర్పంచ్ మీనుగా లలితమ్మ, అంటే తెలియని వారు ఎవరూ ఉండరు. ఈమె అందరిలో సోదర, సోదరి భావంతో స్నేహపూర్వకంగా కలిసి మెలిసిపోతూ ఎదుటివారిని ఆప్యాయంగా పలకరిస్తూ ప్రజల సమస్యను తెలుసుకుంటూ తనదైన శైలిలో 2021 స్థానిక సంస్థల ఎన్నికల్లో పయ్యావుల ఆశీస్సులతో కూడేరు మేజర్ గ్రామపంచాయతీ ఎలక్షన్లలో గట్టి పట్టుదలతో గెలుపొంది. విజయాన్ని సొంతం చేసుకుని తెదేపా ప్రతిష్టను కూడేరు గ్రామపంచాయతీలో అగ్రస్థానానికి తీసుకెళ్లారు. అయితే 2021లో నాడు వైసిపి గాలి బాగా వేస్తున్న సమయంలో 2021 గ్రామపంచాయతీ ఎలక్షన్లో వచ్చాయి. అయితే మండల వ్యాప్తంగా 21 మే లో జరిగిన స్థానిక గ్రామపంచాయతీ ఎలక్షన్లో 14 పంచాయతీలలో అన్ని స్థానాలు వైసిపి నే గెలుస్తుందఅన్న సర్వేలకు దీటుగా ఒంటరిగా పోరాడి సర్వేలను సైతం పక్కకు పెట్టి గ్రామపంచాయతీ ఎలక్షన్లో వైసిపికి దీటుగా గ్రామ సర్పంచ్ స్థానాన్ని కైవసం చేసుకున్నారు. అయితే నాడు వైసిపి ప్రభుత్వంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గ్రామపంచాయతీలకు మూడు సంవత్సరాలు పాటు నిధులను ఆపివేసిన సమయంలో కూడా తనను గెలిపించిన



ప్రజల కోసం గ్రామపంచాయతీలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని లక్ష్యంతో నిధులను సైతం లెక్కచేయకుండా మేజర్ గ్రామపంచాయతీలో నిధులు లేక అభివృద్ధి ఆగిపోయిన సమయంలో కూడా తన సొంత నిధులను వెచ్చించి కూడేరు గ్రామంలో ప్రజలు తాగునీరు కోసం బోర్లు వేయించి గ్రామ ప్రజలకు తాగునీరు అందిస్తున్నారు. అదేవిధంగా గ్రామంలోని అభివృద్ధి పనులను క్షేత్రస్థాయిలో సమతవంతంగా నిర్వహిస్తున్నారు.

## పండించిన పంటలన్నీ ప్రభుత్వమే రైతుసేవాకేంద్రాల ద్వారా కోనుగోలుచేయాలి

శింగనమల, అక్టోబర్ 27 (అనంత ప్రభ)
ఏ పి రైతుసంఘము అద్వర్యములో శింగనమల మండల తహశీల్దార్ కార్యాలయము దగ్గర ధర్నా.
ఈ సంధర్భంగా జిల్లారైతు సంఘము అద్యక్షులు డి.చిన్నప్పయాదవ్ మాట్లాడుతూ,
జిల్లావ్యాప్తంగా వేరుశనగ, మొక్కజోన్నపంటతోపాటు అనేకరకమైన పంటలు,కౌలురైతులుసాగుచేయడము జరిగింది పంటకాలము మా ర్ఫిడీసమయ అయింది కాని తూఫాన్ వలన నష్టపోవడము జరుగుతున్నది అరకోరపండిన పంటలన్నికోతలుజరుగుతున్నాయి కానిగిట్టుబాటు అమాంతంగా ధరపతనమయింది అందువలన పండించినపంటలకు స్వామినాథన్ కమిటీ సిఫారసులమేరకు గిట్టుబాటుధరకోసను 3000 కోట్లుకేటాయించాలి,ప్రకృతి వైపరీత్యాలవలన నష్టపోయిన రైతులకు 4000కోట్లు కేటాయించాలి పంట విత్తుసమయములో ఉన్నగిట్టుబాటు ధర పంటకోతసమయానికి దళారి వ్యవస్థవలన ధరలు తగ్గిపోతున్నాయి అందు వలన రైతులు నష్టపోతున్నారు రైతులు దగ్గర పండించిన పంటలను అప్పుగా కోనుగోలుచేసి నగదు ఇవ్వకుండా రైతులనుమోసము చేస్తున్నారు మరో-సమస్య వర్షానికి తడిసిందిని అమాంతంగా రేట్లు తగ్గిస్తున్నారు అందుకోసం క్వింటా మొక్కజొన్నలను 2,500రూ" తోప్రభుత్వమే కొనుగోలు చేయాలి మరియు వేరుశనగ రైతుల పరిస్థితి కూడా చాలా దుర్భరంగా ఉంది వే-రుశనగ 42 కిలోల బస్తా 3500రూ" రూపాయలతో కొనుగోలు చేయాలి అప్పుడే రైతులకు గిట్టుబాటు ధర దక్కుతుంది లేకుంటే సాగుఖర్చులు అధిక దిక్కుతోచకరైతులు అప్పుల పాలై ఆత్మహత్యల చేసుకుంటున్నారు ఇప్పటికైనా కేంద్రరాష్ట్రప్రభుత్వాలు తక్షణమే స్పందించి పత్తి క్వింటా ధరను 10వేల



రూపాయలతో కొనుగోలు చేయాలి రైతులు ఖరీఫ్ లో పండించిన పంటలన్నీ ప్రభుత్వమే రైతు సేవా కేంద్రముల ద్వారా గిట్టుబాటు ధర అందించి కొనుగోలు చేయాలని, రబిలో పుప్పు శనగ విత్తనాలు ఇంతవరకుఅందించలేదు కనీసముఇప్పుడుఅయినా90శాతము సబ్సిడీతో పప్పుశనగ అందించాలని ఇప్పటికైనాకేంద్రరాష్ట ప్రభుత్వాలు రైతులను వ్యవసాయకూలీలకు,శ్రామికులకు మౌళిక సధుపాయాలు కల్పించి అన్ని విధాలుగా ఆదుకోవాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లాసమితి ద్వారా డిమాండ్ చేస్తున్నాము. పాల్గోన్నవారు,సీపీఐ మండలకార్యదర్శి మధుయాదవ్,సీపీఐమండల సహాయకార్యదర్శి,చికెన్ బాషా,రైతుసంఘము మండల అద్యక్ష కార్యదర్శులు చంద్రశేఖర్ ,భయన్న, సీపీఐ రైతుసంఘము నాయకులు, వెంకటరెడ్డి,నారప్ప, లలితమ్మ, రుప్లానాయక్, జయరాంనాయక్, నాగభయన్న, ఆదినారాయణ, బాషా,వలి, కుళ్ళాయమ్మ, లక్ష్మానాయక్,తదితరులు పాల్గొనడమైనది

## వైయస్సార్సీపి కార్యకర్తకు సీఎంఆర్ఎఫ్ చెక్కు
## మంత్రి ఆదేశాల మేరకు హరీష్ బాబు చేతుల మీదుగా అందజేత

ధర్మవరం, అక్టోబర్ 27 (అనంత ప్రభ)
ప్రజల సంక్షేమం విషయంలో ఎలాంటి రాజకీయ భేదాభిప్రాయాలు లెక్కచేయకుండా, ప్రతి ఒక్కరికీ సహాయం చేయడమే తన ధ్యేయమని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి, ధర్మవరం ఎమ్మెల్యే సత్య కుమార్ యాదవ్ మరోసారి చాటిచెప్పారు. ధర్మవరానికి చెందిన వైయస్సార్సీపి పార్టీ కార్యకర్త వైయస్సార్సీపీ పార్టీ కార్యకర్త చందమూరు నరేంద్ర రెడ్డి గారి భార్య చందమూరు హరిత ఇటీవల ఆరోగ్య సమస్యలతో బాధపడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) కు దరఖాస్తు చేసుకున్నారు. ఆ దరఖాస్తు మంత్రి సత్య కుమార్ యాదవ్ గారి కార్యాలయం ద్వారా పంపించబడింది. మంత్రి సత్య కుమార్ యాదవ్ గారి ప్రత్యేక ఆదేశాల మేరకు ఆ దరఖాస్తు పరిశీలించి ₹1.57 /- లక్షల రూపాయల, సీఎంఆర్ఎఫ్ సాయం మంజూరు చేయబడింది. సోమవారం మంత్రి గారి ఆదేశాల ప్రకారం, మంత్రి నియోజకవర్గ ఇంచార్జ్ హరీష్ బాబు స్వయంగా ఆ వైయస్సార్సీపి కార్యకర్త ఇంటికి వెళ్లి సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేశారు.
ఈ సందర్భంగా హరీష్ బాబు మాట్లాడుతూ %-%... ఆరోగ్య సమస్యలు, జీవన పరిస్థితులు ఎవరి పార్టీని చూసి రావు. పార్టీలు ముఖ్యం కాదు, మనిషి ఆరోగ్యం ముఖ్యం అని మా మంత్రి సత్య కుమార్ యాదవ్ ఎల్లప్పుడూ చెబుతుంటారు. ఆయన దృష్టిలో



పార్టీలు కాదు, మనిషే ప్రధానమైనవాడు. ఏ పార్టీకి చెందిన వారైనా సరే, అనారోగ్యంతో బాధపడే ప్రతి ఒక్కరికి సహాయం అందించడం, వారిని ఆరోగ్యంగా నిలబెట్టడం ఆయన ప్రధాన లక్ష్యం. నా నియోజకవర్గంలో పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరి సమస్యను ముందుండి పరిష్కరించడమే మా ఎజెండా అని మంత్రి సత్య కుమార్ స్పష్టంగా చెప్పారు, అని హరీష్ బాబు తెలిపారు. ప్రజల సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న పథకాలు, రాష్ట్ర సాధ్యిలో సీఎం రిలీఫ్ ఫండ్ వంటి సదుపాయాలు ఎవరి పార్టీ కార్యకర్తైనా సమానంగా అందించాలనే దృక్పథంతో మంత్రి సత్య కుమార్ యాదవ్ నిరంతరం కృషి చేస్తున్నారని హరీష్ బాబు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పోతుకుంట రాజు, శ్రీనివాసులు, కొంక నాగర్జున, పెద్దకోట్ల ఆనంద్, తదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ
## శింగనమల మండల ఎమ్మార్వో ఆఫీస్ వద్ద దర్నా

శింగనమల, అక్టోబర్ 27 (అనంత ప్రభ)
సిపి ఐ ఎంఎల్ న్యూడేమాక్రిసి పార్టీ జిల్లా నాయకులు రామాంజి నేయులు మాట్లాడుతూ!
ప్రభుత్వాలు ఎక్కడైనా ప్రభుత్వ సంస్థలు ఎక్కువగా ఏర్పాటు చేచి ప్రజల కు మేలుజారిగేవిదంగా చేస్తాయి, కాని మన ముఖ్యమంత్రి, బాబు . ప్రభుత్వ సంస్థ లను, ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రెవేట్ పరం చేసి వారి బినామీల మేలు జరిగేవిదంగా చేయాలనీ చూస్తున్నారు, ఈ నిర్ణయం సరైనదికాదు. ఈ నిర్ణయం వలన పేద విద్యార్థులకు, డబ్బులు పెట్టి చదవలేక చదువుకు దూరం అవుతారు. కావున వెంటనే ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రెవేట్ కర్ణ నిర్ణయాన్ని బాబుగారు ఉపాసంహరించుకొని మెడికల్ కాలేజీలు యధావిధిగా ప్రభుత్వం లో ఉండేటట్లు చేయాలి,
అలాగే కూటమి ప్రభుత్వం ఎన్నికకు ముందు ఇచ్చిన వాగ్దానాలలో ఒక్కటైన ఇల్లు లేని నిరుపేద లకు పల్లెలో 3,సంట్లు, పట్టణాలలో 2,సెంట్లు,




ప్రభుత్వం ఇచ్చి ఇంటినిర్మాణం చేసి లబ్ధిదారులకు ఇల్లు అప్పచెప్పుతామణి చెప్పిన వాగ్దానాన్ని వెంటనే అమలు జరపాలని సిపి ఐ ఎంఎల్ న్యూడేమాక్రిసి పార్టీ ద్వారా ప్రభుత్వాన్ని డిమాండు చేస్తున్నాం.
పాల్గొన్నవారు :-రైతుకులి సంఘం, సహాయ కార్యదర్శి, సూరి, లక్ష్మీరంగయ్య, స్వనాగప్ప, శ్రీరాములు, శ్రీనివాసులు, రమేష్, లక్ష్మీనారాయణ, ఓబిరెడ్డి, ఆదినారాయణ, నాగమిని, ఋషింగప్ప, తదితరులు

AP 4PG 28 10 2025 TUESDAYqxp_Layout 1 28-10-2025 05:55 AM Page 2



## విజన్ విద్యార్థుల క్రీడా ప్రతిభ



యాడికి, అక్టోబర్ 27 (అనంత ప్రభ)

యాడికి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానంలో జరిగిన మండల స్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలోని క్రీడా పోటీలలో విజన్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ విద్యార్థులు తమ ప్రతిభను చాటుతూ డివిజన్ స్థాయి పోటీలకు అర్హత సాధించారని విజన్ హై స్కూల్ కరస్పాండెంట్ విశ్వనాథ్ తెలిపారు. ఈ సందర్భంగా అండర్%-%17 విభాగంలో కబడ్డీకి చరణ్, గోవర్ధన్, అమృత్, మధు, మనీ, శ్రీరంగ ఎంపిక కాగా, యోగా విభాగంలో వెంకట్, ఇస్మాయిల్, కోకోలో రవితేజ, విన్సెంట్, రన్నింగ్ విభాగంలో భైరవ, మనోజ్, జ్ఞాన చరణ్, షటిల్‌లో ఫహుదల్లా, జమీల్, ఖదీర్ ప్రతిభ కనబరచి డివిజన్ స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. అలాగే అండర్%-%14 విభాగంలో కబడ్డీకి విజయ్, ఇర్ఫాన్, గణేష్, మౌర్య, రవి, షటిల్‌లో శ్రవణ్, ధనుష్, యోగా విభాగంలో శ్రీకర్ అర్హత సాధించారు. విద్యార్థుల ఈ విజయంపై విజన్ హై స్కూల్ కరస్పాండెంట్ విశ్వనాథ్ మరియు ఉపాధ్యాయ బృందం హర్షం వ్యక్తం చేస్తూ, విద్యతో పాటు క్రీడల్లోనూ విద్యార్థులు రాణించడం గర్వకారణం అని తెలిపారు. విద్యార్థులను మరిన్ని విజయాలు సాధించాలని ఆశీర్వదించారు.

## మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకంలో భాగంగా అవెన్యూ ప్లాంటేషన్ ప్రారంభము



యాడికి, అక్టోబర్ 27 (అనంత ప్రభ)

మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం (ఎంఎన్‌ఆర్జీఎస్) లో భాగంగా మండల కేంద్రం యాడికి నుండి పెద్దపేట వరకు అవెన్యూ ప్లాంటేషన్ (మొక్కల నాటడం) కార్యక్రమాన్ని మండల కన్వీనర్ గొర్తి రుద్రమ నాయుడు, ఏపీవో మద్దిలేటి ప్రారంభించారు. ఈ సందర్భంగా రుద్రమ నాయుడు మాట్లాడుతూ పచ్చదనం పెంపు, పర్యావరణ సంరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ అసిస్టెంట్ ఈశ్వర్ రెడ్డి, టెక్నికల్ అసిస్టెంట్లు నాగేశ్వరరావు, వెంగల్ రెడ్డి, ఫీల్డ్ అసిస్టెంట్ రమేష్, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు

## ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ కోటి సంతకాల సేకరణ కార్యక్రమం



అనంతపురం, అక్టోబర్ 27 (అనంత ప్రభ)

వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ పిలుపు మేరకు, ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ వై.యస్.ఆర్.సి.పి. జిల్లా అధ్యక్షులు శ్రీ అనంత వెంకట రామి రెడ్డి గారి ఆధ్వర్యంలో స్థానిక కలెక్టరు కార్యాలయం ఎదురుగా ఏర్పాటు చేసిన ప్రత్యేక శిబిరంలో చేపట్టిన కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో ఉమ్మడి అనంతపురము జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ శ్రీమతి బోయ గిరిజమ్మ గారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ గారు మాట్లాడుతూ పేద విద్యార్థి కూడా పెద్ద చదువులు చదువుకోవాలనే ఉద్దేశ్యంతో మాజీ ముఖ్యమంత్రి శ్రీ వై.యస్. జగన్ మోహన్ రెడ్డి గారు గత ప్రభుత్వంలో వైద్య విద్య అందరికి చేరువగా అందుబాటులో ఉండాలని కొత్తగా 17 మెడికల్ కాలేజీలు మంజూరు చేశారు. కాని ప్రస్తుత కూటమి ప్రభుత్వం ఈ మెడికల్ కళాశాలను ప్రైవేటీకరణ చేయడం, వైద్య విద్య చదువుకోవాలనే కలలు కనే ఒక సగటు విద్యార్థి కలలపై, భవిష్యత్తుపై నీళు ళ్ళ చల్లడమే అని, కూటమి ప్రభుత్వం వెంటనే ఈ ఆలోచన ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ మేయరు, డిప్యూటి మేయర్లు, కార్పొరేటర్లు, వైసీపీ అనుబంధ సంఘ అధ్యక్షులు, వైసీపీ సీనియర్ నాయకులు, మహిళా నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు

## ఒకరి నిర్లక్ష్యం - వందల కుటుంబాల్లో కన్నీళ్లు



యాడికి, అక్టోబర్ 27 (అనంత ప్రభ)

తాగి వాహనం నడపడం ఎంతటి దుర్ఘటనలకు దారి తీస్తుందో కర్నూల్ దగ్గర జరిగిన ఒక సంఘటనతో మరోసారి రుజువైంది. ఒకరి నిర్లక్ష్యం కారణంగా జరిగిన భయంకర ప్రమాదంలో 20 ప్రాణాలు ఛిద్రమయ్యాయి. ఒక్క క్షణంలో 20 కుటుంబాలు చీకటిలో మునిగిపోయాయి. ట్రావెల్స్ యాజమాన్యంపై కేసులు నమోదై కార్యాలయాలు మూసివేయబడ్డాయి. వందల మంది ఉద్యోగులు నిరుద్యోగులయ్యారు. దాదాపు కొన్ని కుటుంబాలు ఈ ఒక్క ప్రమాదం వల్ల ఆర్థికంగా, మానసికంగా కూలిపోయాయి.

చిన్న నిర్లక్ష్యము జీవితాంతం పశ్చాత్తాపం, ఒకరి తప్పు, వందల కుటుంబాల జీవనాన్ని నాశనం చేసింది. ఈ సంఘటన మనందరికీ గట్టి పాఠం చెబుతోంది. తాగి వాహనం నడపకూడదు, రోడ్డు మీదకు రాకూడదని తెలుపుతోంది. ముఖ్యంగా తల్లిదండ్రులు మీ పిల్లలు ఎక్కడ ఉన్నారో, ఏం చేస్తున్నారో గమనించండి . నా పిల్లాడు అలాంటివాడు కాదు అనే అహంకారం మానుకోండి. నా పిల్లాడు జాగ్రత్తగా ఉండాలి అనే బాధ్యత తీసుకోండి. మద్యం క్షణిక ఆనందం ఇచ్చినా, జీవితం మొత్తం పాడుచేస్తుంది. రోడ్డుపై అడుగుపెట్టే ప్రతివారు ఒక బాధ్యతతో ఉండాలి. మన ప్రాణం మాత్రమే కాదు, ఇంకొకరి జీవితం కూడా మన చేతుల్లోనే ఉందని గుర్తుంచుకోవాలి. ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవడమే కాదు, మన మనసులో కూడా మార్పు రావాలి. జాగ్రత్తగా జీవించడం సమాజానికి గౌరవం! ఒక్కరి బాధ్యత వందల కుటుంబాల భవిష్యత్తును కాపాడగలదు. మనం ఆ ఒక్కరుగా మారుదాము

## బత్తల సీమోన్ జ్ఞాపకార్థం అగాపే వృద్ధాశ్రమంలో అన్నదానం





యాడికి, అక్టోబర్ 27 (అనంత ప్రభ)

యాడికి మండల కేంద్రంలోని రాఘవేంద్ర కాలనీలో ఉన్న అగాపే వృద్ధాశ్రమంలో బత్తల సీమోన్ 8వ వర్ధంతి సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆశ్రమ ఫౌండర్ బత్తల ప్రసాద్ తమ తండ్రి కీర్తిశేషులు బత్తల సీమోన్ గారి జ్ఞాపకార్థం ఈ సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంలో బత్తల ప్రసాద్‌తో పాటు ఆయన సతీమణి యెమిమా, కుమార్తె క్యాథలిన్ రోని, కుమారుడు కెనిత్ తదితరులు ఆశ్రమంలోని వృద్ధులతో కలసి భోజనాలు వడ్డించారు. కార్యక్రమంలో పాల్గొన్న ఆశ్రమ వాసులు బత్తల కుటుంబం చూపిన సానుభూతి, సేవాతత్వం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. మాకు ఆశ్రయమిచ్చి ప్రేమతో ఆదరిస్తూ పోషించిన మా తండ్రిగారికి ఈ రోజు నివాళులు అర్పిస్తున్నాము. ఆయన స్ఫూర్తితో ఇలాంటి సేవా కార్యక్రమాలు నిరంతరం కొనసాగిస్తాము అని బత్తల ప్రసాద్ తెలిపారు. ఆశ్రమ వాసులు కూడా బత్తల ప్రసాద్ కుటుంబానికి ధన్యవాదాలు తెలుపుతూ మాకు రుచికరమైన విందు ఏర్పాటు చేసినందుకు ఆశ్రమ ఫౌండర్ బత్తల ప్రసాదుకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ సిబ్బంది, స్థానికులు పాల్గొన్నారు.

## పత్రికా విలేకరి పై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం...!



శింగనమల, అక్టోబర్ 27 (అనంత ప్రభ)

ప్రజాస్వామ్యంలో నాలుగో స్థంభంగా ఉన్న మీడియాపై దాడులకు పాల్పడడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని సింగనమల మండల ఏపీయూడబ్ల్యూజే ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు పేర్కొన్నారు. సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదికలో శింగనమల తహసిల్దార్ శేషారెడ్డిని వారు కలిసి వినతి పత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ సమాజంలో జరుగుతున్న పరిణామాలపై వార్తలు రాసే స్వేచ్ఛ పత్రికలకు ఉంటుందని, పేపర్లలో తమకు వ్యతిరేక వార్తలు వస్తే, వాటికి ఖండనలు ఇవ్వటం, వివరణలు ఇవ్వటం చేయాలి.కానీ బెదిరింపులకు, భౌతిక దాడులకు దిగడం ప్రజాస్వామ్యంలో సరికాదని, తక్షణమే పత్రికా విలేఖరి పై బెదిరింపులకి దిగిన వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాము. ప్రజాశక్తి రిపోర్టర్ పెద్దన్నపై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాము.ఇలాంటి చర్యలు పత్రికా స్వేచ్ఛను హరించడమే అవుతుంది. పత్రికా విలేకరులు అనేక కోణాల్లో వారికి తెలిసిన విషయాలను వార్తలు గా రాస్తారు. వాటిలో ఎవరికైనా నొప్పించే విషయం వుంటే తగిన రీతిలో ప్రశ్నించాలి, లేదా ఫిర్యాదు చేయాలి అనిఅన్నారు. ) తదితరులు పాల్గొన్నారు.

## దేశాయి రెడ్డప్ప రెడ్డి మృతికి "అనంత" సంతాపం



అనంతపురం, అక్టోబర్ 27 (అనంత ప్రభ)

ఉమ్మడి అనంతపురం జిల్లా మాజీ జెడ్పీ చైర్మన్ దేశాయి రెడ్డప్ప రెడ్డి మృతికి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి సంతాపం తెలియజేశారు. శ్రీసత్యసాయి జిల్లా తనకల్లు మండలం పరాకువాండ్లపల్లెలో సోమవారం రెడ్డప్ప రెడ్డి తుదిశ్వాస విడిచారు. విషయం తెలుసుకున్న అనంత వెంకటరామిరెడ్డి పరాకువాండ్లపల్లెకు చేరుకుని దేశాయి రెడ్డప్ప రెడ్డి పార్థివదేహానికి నివాళి అర్పించారు. అనంతతో పాటు మాజీ మంత్రి రఘువీరారెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు కడపల మోహన్ రెడ్డి, అత్తార్ చాంద్ బాషా, కదిరి మున్సిపల్ మాజీ చైర్మన్ రమేష్ రెడ్డి తదితరులు నివాళి అర్పించారు. కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. సుదీర్ఘ కాలం కాంగ్రెస్ పార్టీలో ఉన్న దేశాయి రెడ్డప్ప రెడ్డి జెడ్పీ చైర్మన్‌గాను, ఏడీసీసీ బ్యాంక్ చైర్మన్‌గానూ విశేష సేవలు అందించారని అనంత వెంకట రామిరెడ్డి అన్నారు. ఉమ్మడి జిల్లా అభివృద్ధితో పాటు వెనుకబడిన కదిరి ప్రాంతంపై చెరగని ముద్రవేసుకున్నారని తెలిపారు. రైతాంగం సమస్యల పరిష్కారానికి ఎప్పుడూ ముందుండేవారని అన్నారు. నైతిక విలువలతో రాజకీయాలు చేశారని, తమ కుటుంబానికి ఆత్మీయులని పేర్కొన్నారు. ఎంతో మంది రాజకీయ నాయకులకు దేశాయి రెడ్డప్ప రెడ్డి మార్గదర్శకులుగా నిలిచారని తెలిపారు. ఆయన ఆత్మకు శాంతికలగాలని పేర్కొన్నారు

## ఉరవకొండలో కౌలు రైతుల ధర్నా: బ్యాంకు రుణాలు ఇవ్వాలని డిమాండ్!



ఉరవకొండ, అక్టోబర్ 27 (అనంత ప్రభ)

అనంతపురం జిల్లా ఉరవకొండ నియోజకవర్గంలో కౌలు రైతుల సమస్యలపై 'దేవాలయ భూముల కౌలు రైతులు సంఘం' ఆధ్వర్యంలో యూనియన్ బ్యాంక్ మరియు పోలీస్ స్టేషన్ వద్ద సోమవారం ధర్నా నిర్వహించారు. కౌలు రైతులందరికీ తక్షణమే బ్యాంకు రుణాలు మంజూరు చేయాలని ఈ సందర్భంగా వారు తీవ్రంగా డిమాండ్ చేశారు.

ముఖ్య డిమాండ్లు

కౌలు రైతులు తమ డిమాండ్లను ఈ విధంగా వెల్లడించారు:

భూ యజమాని సంతకం లేకుండా రుణాలు: భూ యజమాని సంతకంతో నిమిత్తం లేకుండా, ఆర్.బి.ఐ. నిబంధనల ప్రకారం కౌలు రైతులందరికీ బ్యాంకులు రుణాలు మంజూరు చేయాలి.

రూ. 2 లక్షల రుణం: ప్రతి కౌలు రైతుకు రూ. 2 లక్షల రూపాయల వరకు పంట రుణం ఇవ్వాలి.

సీసీఆర్ కార్డుదారులకు రుణాలు: సీసీఆర్ (క్రాప్ కల్టివేటర్ రైట్స్) కార్డులు ఉన్న కౌలు రైతులందరికీ తక్షణమే పంట రుణాలు అందించాలి.

సంఘం నాయకుల ఆవేదన

గత సంవత్సరం కౌలు రైతులకు పంట రుణాలు ఇస్తామని చెప్పి, సమయం అయిపోయిందన్న సాకుతో ఇవ్వలేదని నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. కౌలు రైతుల సంఘం నాయకులు మాట్లాడుతూ, "కష్టపడిన కౌలు రైతులకు రేయింబవళ్లు తేడా లేకుండా శ్రమించినా రుణాలు ఇవ్వడం లేదు. కానీ ప్రైవేట్ కార్పొరేషన్లకు మాత్రం బ్యాంకులు సులభంగా రుణాలు ఇస్తున్నాయి. తక్షణమే కౌలు రైతులందరికీ బ్యాంకు రుణాలు ఇవ్వాలి" అని డిమాండ్ చేశారు.

ఈ సంవత్సరమైనా కౌలు రైతులను ఆదుకోవాలని, వారికి తగిన పంట రుణాలు మంజూరు చేయాలని దేవాలయ కౌలు రైతుల సంఘం ప్రభుత్వాన్ని కోరింది.

ఈ ధర్నా కార్యక్రమంలో దేవాలయ భూముల కౌలు రైతుల సంఘం నాయకుడు పెద్ద ముస్తూర్ బి. వెంకటేశులు, ఉరవకొండ మండల నాయకుడు సురేష్, సీనప్ప, రెహమాన్, సుంకన్న, ధనంజయ, ఓబన్న, నాగప్ప, గంగన్న, సురేంద్రతో పాటు పలువురు మహిళా కౌలు రైతులు పాల్గొన్నారు

## అయ్యప్ప చలువతో ఎం ఏల్ ఏ అయ్యాను. దగ్గుపాటి



ఉరవకొండ, అక్టోబర్ 27 (అనంత ప్రభ)

విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ రంగాచారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అయ్యప్పస్వామి పడిపూజ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పాల్గొన్నారు. హైదరాబాద్ నుంచి శబరిమలకు 1,300 కిలోమీటర్ల సుదీర్ఘ పాదయాత్ర చేపట్టిన 156 మంది అయ్యప్ప భక్తులకు ఈ సందర్భంగా పాతూరులోని వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించారు.

పాదయాత్ర, పడిపూజ విశేషాలు

అన్నదానం: అయ్యప్ప భక్తులకు విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ రంగాచారి ప్రతి ఏటా పాదయాత్ర సమయంలో అన్నదానం ఏర్పాటు చేస్తున్నారు.

పడిపూజ: నేడు ఆలయంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పడిపూజ కార్యక్రమంలో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.

ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ వ్యాఖ్యలు

ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ, హైదరాబాద్ నుంచి శబరిమల వరకు 1,300 కిలోమీటర్లు పాదయాత్ర చేయడం చిన్న విషయం కాదని, అది కేవలం అయ్యప్ప కృప వలనే సాధ్యమవుతోందని కొనియాడారు.

ఆయన తన వ్యక్తిగత అనుభవాన్ని పంచుకుంటూ, "నేను 1999 నుంచి అయ్యప్ప మాల వేస్తున్నాను, ఇప్పుడు 25వ సారి మాల వేశాను. అయ్యప్ప కృపాకటాక్షల వలనే నేను ఎమ్మెల్యే అయ్యాను. మనసులో ఏ కోరిక అనుకున్నా నెరవేర్చే దైవం అయ్యప్పస్వామి" అని పేర్కొన్నారు.

అయ్యప్ప భక్తుల కోసం గొప్ప మనసుతో అన్నదానం ఏర్పాటు చేసిన రంగాచారిని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ప్రత్యేకంగా అభినందించారు

## అమడగూరులో వైసీపీకి భారీ ఎదురుదెబ్బ 20 కుటుంబాలు వైసీపీని వీడి టీడీపీ లో చేరాయి



అమడగూరు, అక్టోబర్ 27 (అనంత ప్రభ)

మండలంలో వైసీపీ భారీ షాక్ తగిలింది. చినగాని పల్లి పంచాయతీ ఆకులవాండ్లపల్లికి చెందిన 20 కుటుంబాలు వైసీపీని వీడి టీడీపీ లోకి చేరాయి. చినగాని పల్లి పంచాయతీ వైసీపీలో కీలకంగా ఉన్న హనుమంత్ రెడ్డి, ఎం హనుమంత రెడ్డి, డి భాస్కర్, జయరాం ,ఎం రామలింగారెడ్డి, ఎం భాస్కర్ రెడ్డి, జి అది,ఎం రామచంద్ర, జయరాం రెడ్డి, వి శివ, రామచంద్ర, రామయ్య, రాజశేఖర్ రెడ్డి, పి సుధాకర్ రెడ్డి తో పాటు పలువురు సోమవారం పుట్టపర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి సమక్షంలో టీడీపీ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి ఎమ్మెల్యే, మాజీ మంత్రి టీడీపీ కండువాలు వేసి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. వైసీపీలో గత కొన్నేళ్లుగా పనిచేస్తున్నా తమకి ఎలాంటి గుర్తింపు లేదని, తమ ప్రాంతం ఎలాంటి అభివృద్ధికి నోచుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. సీఎం చంద్రబాబు నాయుడు రాష్ట్రాభివృద్ధి కోసం పనిచేస్తున్న తీరు, స్థానికంగా ఎమ్మెల్యే సింధూర రెడ్డి పని తీరు చూసి టీడీపీలో చేరామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో అమడగూరు మండల టీడీపీ కన్వీనర్ గోపాల్ రెడ్డితో పాటు మండల టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం



అనంతపురం, అక్టోబర్ 27 (అనంత ప్రభ)

ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు వచ్చే ప్రతీ పిటీషన్ ను లోతుగా విచారించి చట్ట పరిధిలో పరిష్కారం చూపాలని జిల్లా ఎస్పీ శ్రీ పి.జగదీష్ పోలీసు అధికారులను ఆదేశించారు. ప్రజల సమస్యలను త్వరితగతిన నాణ్యతగా పరిష్కారం చూపాలనే రాష్ట్ర ప్రభుత్వం సంకల్పం మేరకు జిల్లా ఎస్పీ గారు ఈరోజు స్థానిక పోలీసు కాన్ఫరెన్స్ హాలులో పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెస్సల్ సిస్టమ్ ( ప్రజా సమస్యల పరిష్కార వేదిక ) కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా నలమూలల నుండీ వచ్చిన ప్రజల నుండీ ఎస్పీ గారు 145 ఫిర్యాదులు స్వీకరించారు. పిటీషనర్లతో ముఖాముఖి మాట్లాడారు. లోతుగా వారి సమస్యలను విని అక్కడికక్కడే సంబంధిత పోలీసు అధికారులకు ఫోన్ చేసి సదరు ఫిర్యాదులపై చట్టపరంగా చర్యలు తీసుకునేలా ఆదేశాలు జారీ చేశారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. భార్యాభర్తల గొడవలు, కుటుంబ సమస్యలు, రస్తా వివాదాలు, తదితర అంశాలపై ఫిర్యాదులు అందాయి. ఈకార్యక్రమంలో అనంతపురం మహిళా డీఎస్పీ ఎస్ మహబూబ్ బాషా, తదితరులు పాల్గొన్నారు

## నిలకడగా పీఏబీఆర్ డ్యామ్ నీటిమట్టం



కూడేరు, అక్టోబర్ 27 (అనంత ప్రభ)

కూడేరు మండల పరిధిలోని పీఏబీఆర్ డ్యాం నీటిమట్టం నిలకడగా ఉంది. రిజర్వాయర్ పూర్తి సామర్థ్యం 11. 100 టీఎంసీలు ఉండగా ఎఫ్ ఆర్ ఎల్ లెవెల్ 443 మీటర్లకు నీటి ప్రవాహం చేరుకుంది ప్రస్తుత సామర్థ్యం 5.386 టీఎంసీలు గాను ప్రస్తుతం 435.800 మీటర్లకు నీటిమట్టం చేరుకుంది. లింక్ ఛానల్ ద్వారా 150 క్యూసెక్కులు హంద్రీనీవా కాలువ ద్వారా 400 క్యూసెక్కులు మొత్తం కలిపి 550 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతుంది దిగువకు 35 క్యూసెక్కుల నీరు కుడికాల ద్వారా 695 క్యూసెక్కుల నీరు విద్యుత్తుకు స్పిల్ వే ద్వారా 1115 క్యూసెక్కుల నీరు సరాసరి తాగునీరుకు 55 క్యూసెక్కుల నీరు వృధా నీరు 25 మొత్తం 1925 క్యూసెక్కులనీరు దిగువకు వదులుతున్నట్టు పీఏబీఆర్ డ్యామ్ పర్యవేక్షణ అధికారులు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్డెంట్ ఇంజనీర్ పి .సుధాకర్ రావు, డిప్యూటీ సూపర్డెంట్ ఇంజనీర్ బి. పెంచలయ్య, అసిస్టెంట్ ఇంజనీర్ ముత్యాలప్ప, గంగమ్మ, లక్ష్మీదేవి, రేణుక , తదితరులు పాల్గొన్నారు.

## పంపనూరు తండాలో అమ్మవారి ప్రత్యేక పూజల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి



ఆత్మకూరు, అక్టోబర్ 27 (అనంత ప్రభ)

ఆత్మకూరు మండలం పంపనూరు తండా లోని నూతనంగా వెలిసిన శ్రీ కాళికామాత ఆలయంలో సోమవారం రాప్తాడు మాజీ ఎమ్మెల్యే నియోజకవర్గం సమన్వయకర్త తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి . ప్రత్యేక పూజలు చేశారు. శ్రీ కాలికామాతా విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. గ్రామస్తుల ఆహ్వానం మేరకు ముఖ్య అతిథిగా హాజరైన తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి సోదరుడు సీనియర్ నాయకులు తోపుదుర్తి రాజశేఖర్ రెడ్డి కుమార్తె వివాహానికి ప్రతి ఒక్కరూ రావాలని ఆహ్వానించారు. ఆయన వెంట పార్టీ నాయకులు, గ్రామస్థులు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణలో పాల్గొన్న సమన్వయకర్త ఈరలకప్ప మరియు జెడ్పిటిసి అనంతరాజు



మడకశిర, అక్టోబర్ 27 (అనంత ప్రభ)

రోళ్ళ మండలం రత్నగిరి గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసినటువంటి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి విగ్రహావిష్కరణ కార్యక్రమానికి నియోజకవర్గం సమన్వయకర్త ఈరల కప్ప గారు మరియు జడ్పిటిసి అనంతరాజు గారు వందలాది అంబేద్కర్ అభిమానులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు .

ఈరలకప్ప గారు మాట్లాడుతూ ఈరోజు మనం ఇంత స్వేచ్ఛగా మాట్లాడుతున్నాం అన్ని హక్కులు పొందుతున్నాం అంటే ఆరోజు అంబేద్కర్ గారి త్యాగం ఎంతగానో ఉందని అలాంటి మహానాయకుడు విగ్రహాన్ని ఊరూరా ఏర్పాటు చేసుకుంటే భావితరాలకు ఎంతో స్ఫూర్తిదాయకంగా ఉంటుందని తెలిపారు

## అనంతపురం పేరు జాతీయ స్థాయిలో రాణించాలి. తైక్వాండో విజేతలకు ఎమ్మెల్యే దగ్గుపాటి పిలుపు



ఉరవకొండ, అక్టోబర్ 27 (అనంత ప్రభ)

అనంతపురం పేరు జాతీయ స్థాయిలో వినిపించాలని తైక్వాండో విజేతలకు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సూచించారు. ఆంధ్రప్రదేశ్ తైక్వాండో అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన 42వ అంతర్ జిల్లాల రాష్ట్ర స్థాయి జూనియర్ తైక్వాండో పోటీల్లో అనంతపురం వాసులు గెలుపొందారు. విజయనగరం జిల్లాలో జరిగిన పోటీల్లో అద్భుతమైన ప్రతిభ కనబరిచారు. ఈ నేపథ్యంలో అర్బన్ కార్యాలయంలో ఎమ్మెల్యే దగ్గుపాటిని కలవగా.. వారిని ప్రత్యేకంగా అభినందించారు. రాష్ట్ర స్థాయిలో అనంతపురం పేరు వినిపించేలా చేశారన్నారు. ఇప్పుడు బెంగళూరులో జరగబోయే జాతీయ స్థాయి పోటీల్లో కూడా పతకాలు సాధించాలన్నారు. విద్యార్థుల భవిష్యత్ కు క్రీడలు ఎంతగానో దోహదపడుతాయని.. తల్లిదండ్రులు తమ పిల్లల్ని క్రీడల వైపు ప్రోత్సహించాలని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సూచించారు

## మడకశిర నియోజకవర్గం గుడిబండ మండలం జి ఎస్ తాండ గ్రామంలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమంకార్యక్రమం



మడకశిర, అక్టోబర్ 27 (అనంత ప్రభ)

మాజీ ముఖ్యమంత్రి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి గారి ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా జగన్మోహన్ రెడ్డి గారు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కోటి సంతకాల సేకరణ రాష్ట్రంలో వైఎస్సార్‌సీపీ నిర్వహిస్తున్న కోటి సంతకాల మహా ఉద్యమం, ఈరోజు గుడిబండ మండలం జి ఎస్ తాండ గ్రామంలో ప్రతి ఇంటింటికి తిరిగి కోటి సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సభకు ముఖ్య అతిథిగా ఈరలక్కప్ప గారు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఈరలక్కప్ప గారు మాట్లాడుతూ, ప్రభుత్వ వైద్య కళాశాలలను ప్రైవేటుపరం చేసేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేస్తున్న కుట్రలను ప్రజలంతా ఐక్యమై తిప్పికొట్టాలని ఈరలక్కప్ప గారు పిలుపునిచ్చారు. ప్రభుత్వ విద్య, వైద్యం పేదలకు అందుబాటులో ఉండాలనే లక్ష్యంతో గత వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం కొత్త మెడికల్ కళాశాలలను ఏర్పాటు చేసిందని ఆయన గుర్తుచేశారు. ప్రస్తుత ప్రభుత్వం ఆ గొప్ప ఆశయానికి తూట్లు పొడిచి, వైద్య కళాశాలలను ప్రైవేటు వ్యక్తులకు అప్పగించేందుకు తెర వెనుక ప్రయత్నాలు చేస్తోంది. ఈ ప్రైవేటీకరణ వల్ల పేద విద్యార్థులకు డాక్టర్ అయ్యే అవకాశం దూరం అవుతుంది. గ్రామీణ ప్రాంత ప్రజలకు అందుబాటులో ఉన్న నాణ్యమైన ప్రభుత్వ వైద్య సేవలు కనుమరుగవుతాయి అని ఈరలక్కప్ప గారు ఆందోళన వ్యక్తం చేశారు. వైఎస్సార్‌సీపీ అధినేత వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి గారు పేద ప్రజల సంక్షేమం కోసం ఎన్నో విప్లవాత్మకమైన పథకాలను ప్రవేశపెట్టారని, వాటిని చంద్రబాబు ప్రభుత్వం నిర్వీర్యం చేస్తోందని విమర్శించారు. ఉచిత విద్యుత్ మొదలుకొని అమ్మఒడి వరకు అన్నింటినీ రద్దు చేసే కుట్ర జరుగుతోంది. ప్రజలు అప్రమత్తంగా ఉండి, వైఎస్సార్‌సీపీకి మద్దతుగా ఈ సంతకాల సేకరణలో పాల్గొనాలి అని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు డి ఎల్ యంజారేగౌడ్, ఎంపీపీ రాధమ్మ, నాగరాజు, చంద్రనాయక్, సర్పంచులు, ఎంపీటీసీ లు, పంచాయతీ కార్యకర్తలు, నాయకులు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## మొక్కజొన్న కొనుగోలుకు సహకరించండి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చం నాయుడుకి ఎమ్మెల్యే కాలవ విజ్ఞప్తి



రాయదుర్గం, అక్టోబర్ 27 (అనంత ప్రభ)

రాయదుర్గం నియోజకవర్గంలో రైతులు పండించిన మొక్కజొన్న ఉత్పత్తులను ప్రభుత్వం కొనుగోలు చేసేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చం నాయుడుకు ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు విజ్ఞప్తి చేశారు. సోమవారం ఈ మెయిల్ ద్వారా మంత్రికి విన్నవించారు. ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌లో రైతులు తమ కష్టార్జిత ధనంతో, ఆరుగాలం శ్రమించి మొక్కజొన్న పంటను సాగు చేశారునీ అందులో వివరించారు. అత్యంత వెనుకబడ్డ రాయదుర్గం నియోజకవర్గంలోని డీ.హిరేహాల్, బొమ్మనహాల్, కనేకల్లు, రాయదుర్గం రూరల్, గుమ్మఘట్ట ఐదు మండలాల రైతులు దాదాపు 12115 హెక్టర్లలో మొక్కజొన్న పంటను సాగు చేశారని తెలియజేశారు. పంట దిగుబడి సంతృప్తికరంగా వచ్చినప్పటికీ, గిట్టుబాటు ధర అందక రైతంగం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటుందని పేర్కొన్నారు. ప్రభుత్వం నిర్ణయించిన కనీస మద్దతు ధర క్వింటాకు రూ.2,400గా ఉండగా దళారులు కేవలం రూ.1,700కే కొనుగోలు చేస్తూ రైతులను మోసం చేస్తున్నారన్నారు. దాంతోపాటు తుఫాన్ ప్రభావంతో కురిసిన వర్షాల కారణంగా రైతులు పంటను అరబెట్టడంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వివరించారు. ఎకరాకు సాగుకు సుమారు రూ.30వేల పైగా పెట్టుబడి పెట్టాలని వివరించారు. రైతుల ఆర్థిక పరిస్థితి దృష్ట్యా రాయదుర్గం నియోజకవర్గంలోని బొమ్మణహల్, కనేకల్లు, డీ. హీరేహల్, రాయదుర్గం రూరల్, గుమ్మఘట్ట, మండలాల్లో తక్షణమే మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి పంటను కొనుగోలు చేసేలా చర్యలు తీసుకోవాలని కాలవ విజ్ఞప్తి చేశారు

## ఆమిద్యాలలో వెలుగని వీధి దీపం ఈ దీపానికి రాజకీయ గండం



ఉరవకొండ, అక్టోబర్ 27 (అనంత ప్రభ)

ఆమిధ్యాలలో సంవత్సరాలు గడుస్తున్న ఎన్నిసార్లు విన్నవించుకున్న సర్పంచ్ గాని లైన్మెన్ గాని వీధి దీపాన్ని బిగించకుండా ఈ వీధి దీపం బిగిస్తే మా విధులకు ఇబ్బందులు కలుగుతాయేమోనని, గ్రామంలో ప్రధాన కూడలిలో ఉన్న వీధి దీపానికి గ్రహణం పట్టినట్టు అయినది. సర్పంచ్ నువ్వు అడిగితే లైన్ మాన్ మీద, లైన్మెన్ అడిగితే సర్పంచ్ మీద ఒకరి మీద ఒకరు చెబుతూనే ఉన్నారు కానీ లైట్ మాత్రం వెలగడం లేదు. వీధిలైటు వెలగక అంధకారంగా ఆ కాలనీవాసులు పాములు తేళ్లు ఇతర విషపురుగులు వల్ల ఇబ్బందులు వాటిల్లుతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు దయచేసి ఈ వీధి వీధి దీపాన్ని ఏర్పాటు చేయాలని వెలిగేలా చూడాలని ఆ వీధి ప్రజలు డిమాండ్ చేస్తున్నారు

## కె జి ఎన్ వర్క్ షాప్ లో చోరీ. రూ 2.50 లక్షల ఇత్తడి మోటర్లు ఎత్తుకుపోయిన దుండగులు



ఉరవకొండ, అక్టోబర్ 27 (అనంత ప్రభ)

ఉరవకొండ పట్టణంలోని గవి మఠం ఆవరణంలో కేజీఎన్ ఇంజనీరింగ్ వర్క్ షాప్ లో చోరీ జరిగింది. వివరాలు ఉన్నాయి వర్క్ షాప్ తాళాలు పగలగొట్టి రూ,2.50 లక్షల విలువచేసే ఇత్తాడి బేరింగులు, మోటర్లుఎత్తుకొని వెళ్లారు. ఈ విషయంపై బాధితుడు ఉరవకొండ పోలీస్టేషన్లో ఫిర్యాదు చేశారు

## సమస్యల చెంతకే కలెక్టర్.. జిల్లా ఎస్పీ



కదిరి, అక్టోబర్ 27 (అనంత ప్రభ)

సోమవారం కదిరి ఆర్డీవో కార్యాలయంలో నిర్వహించిన, ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎ,శ్యాంప్రసాద్ ఐఏఎస్ గారు,జిల్లా ఎస్పీ శ్రీ ఎస్ సతీష్ కుమార్ ఐపీఎస్ గారు కార్యక్రమంలో పాల్గొన్నారు. సదూర ప్రాంతాల నుండి వివిధ సమస్యల కొరకు జిల్లా కేంద్రానికి వచ్చే ఫిర్యాదుదారులకు వారి సమస్యలను పరిష్కరించేందుకు వారి వద్దకే వెళ్లి ప్రజల నుండి అర్జీలు స్వీకరిస్తు వారి సమస్యల పరిష్కారానికి శ్రీకారం చుట్టారు.

## ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైఎస్సార్సీపీ కోటి సంతకాల సేకరణ



ఉరవకొండ, అక్టోబర్ 27 (అనంత ప్రభ)

విడపనకల్లు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఉరవకొండ వైసిపి ఇన్చార్జ్,మాజీ ఎమ్మెల్యే,పిఏసి సభ్యులు వై.విశ్వేశ్వర్ రెడ్డి,రాయలసీమ వైసీపీ విద్యార్థి విభాగం అధ్యక్షుడు వై.ప్రణయ రెడ్డి ఆదేశాల మేరకు మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా పాల్తూరులో కోటి సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ వైయస్సార్ సిపి ప్రభుత్వం ప్రతి జిల్లాకు ఒక బోధాసుపత్రి ఉండాలన్న సంకల్పంతో వైసిపి ప్రభుత్వం తెచ్చిన మెడికల్ కాలేజీలను ప్రైవేటుపరం చేస్తూ,తన బినామీలకు,తన మనుషులకు కట్టబెట్టే ప్రయత్నం చేస్తున్నారని,ఈ పరిస్థితులన్నిటిని రాష్ట్ర ప్రజలు గమనిస్తూనే ఉన్నారని,కూటమి ప్రభుత్వ చర్యలతో వైద్య విద్యార్థులకు,రాష్ట్ర ప్రజలకు ఎంతో నష్టం వాటిల్లుతుందని,మధ్యతరగతి,పేదలకు తీవ్ర ఇబ్బందులు వస్తాయని,దీనికి నిరసనగా రాష్ట్ర ప్రభుత్వానికి కనువిప్పు కలిగించడం కోసం,వైద్య విద్యార్థులకు,రాష్ట్ర ప్రజలకు నష్టం వాటిల్లకూడదని,ప్రైవేటీకరణను నిలిపివేయాలని కోరుతూ,వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాలతో కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కరణం పుష్పావతి భీమరెడ్డి,మండల కన్వీనర్ రమేష్,రాకెట్ల అశోక్ కుమార్,మండల ఉపాధ్యక్షుడు నాగేంద్ర,మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఉమాశంకర్, వైసిపి నాయకులు డిష్ వెంకటేష్,షణ్ముఖ గౌడ్,రామాంజనేయులు రెడ్డి,రామన్న,కుడితిని రాము,వన్నూరుస్వామి,మాలాపురం రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు

## అనంతపురం జిల్లా ఉరవకొండలో భారీ వర్షం ప్రైవేటు పాఠశాల జలదిగ్బంధం



ఉరవకొండ, అక్టోబర్ 27 (అనంత ప్రభ)

అనంతపురం జిల్లాలోని ఉరవకొండ ప్రాంతంలో అకస్మాత్తుగా కురిసిన గంటన్నర పాటు దంచికొట్టిన భారీ వర్షానికి జనజీవనం అస్తవ్యస్తమైంది. ఈ కుండపోత వాన ధాటికి పట్టణంలోని లోతట్టు ప్రాంతాలు, ముఖ్యంగారంగా వీధి లో ఉన్న శ్రీ వివేకానంద ప్రైవేటు పాఠశాల ఉన్న వీధి పూర్తిగా జలదిగ్బంధంలో చిక్కుకుంది.

తీవ్ర ఇబ్బందులు: వర్షపు నీరు రహదారులపై భారీగా నిలిచిపోవడంతో, ముఖ్యంగా పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. , నీరు మోకాళ్ల లోతుకు చేరడంతో వాహనాల రాకపోకలకు అంతరాయం కలిగింది.

పాఠశాలకు వెళ్లే మార్గంలో: పిల్లలు, వారి తల్లిదండ్రులు చేతుల్లో గొడుగులు పట్టుకుని, మోకాలి లోతు నీటిలో నడుస్తూ పాఠశాలకు వెళ్లడానికి, తిరిగి ఇంటికి చేరుకోవడానికి పడ్డ కష్టం హృదయ విదారకంగా ఉంది. ఆటోలు, ద్విచక్ర వాహనాలు, కార్లు కూడా ఈ నీటి ప్రవాహంలో నెమ్మదిగా వెళ్లాల్సి వచ్చింది. కొందరు మోటార్ సైకిల్‌పై ఉన్నా, మరికొందరు స్కూటర్‌ను నెట్టుకుంటూ వెళ్లడం పరిస్థితికి అద్దం పడుతోంది.

డ్రైనేజీ వ్యవస్థ సమస్య: ఈ స్థాయిలో నీరు నిలిచిపోవడానికి ప్రధాన కారణం డ్రైనేజీ వ్యవస్థ సక్రమంగా లేకపోవడమేనని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రతిసారీ భారీ వర్షం వచ్చినప్పుడు ఇలాంటి పరిస్థితే ఎదురవుతుందని, దీనికి శాశ్వత పరిష్కారం చూపాలని ప్రజలు కోరుతున్నారు.

ఈ వర్షం ఉరవకొండ వాసుల దైనందిన జీవితాన్ని పూర్తిగా ప్రభావితం చేసింది. వర్షం తగ్గినప్పటికీ, నిలిచిపోయిన నీరు, బురద కారణంగా లోతట్టు ప్రాంతాల ప్రజలు, ముఖ్యంగా పాఠశాల విద్యార్థులు మరింత అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఏర్పడిందని విద్యార్థుల తల్లిదండ్రులు కృష్ణ, వనజలు తెలిపారు.

పట్టణం లో ని పలువీధుల్లో .వర్షం నీటితో పౌర వ్యవస్థ స్తంభించింది

## ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం ప్రారంభోత్సవం ..




రాయదుర్గం, అక్టోబర్ 27 (అనంత ప్రభ)

రాయదుర్గం పట్టణంలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల విద్యార్థిని విద్యార్థులు 74 ఊడేగోళం ప్రాథమిక పాఠశాల పరిసర ప్రాంతాలలో ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరాన్ని సోమవారం ఉదయం 10 గంటలకు ప్రారంభంబించారు

ఈ కార్యక్రమానికి 74 ఊడేగోళం ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు హేమలత మేడం గారి అధ్యక్షతన ప్రారంభించి, ముఖ్యఅతిథిగా రాయదుర్గం మండల ఎడ్యుకేషన్ ఆఫీసర్ ఇర్షా ద్ మహమ్మద్, గ్రామ సర్పంచ్ ఉలిగప్ప, మద్దానేశ్వర స్వామి దేవస్థానం కమిటీ అధ్యక్షులు జి బసవరాజ్, మాజీ జెడ్పిటిసి గోవిందప్ప, మాజీ జెడ్పిటిసి అప్పాజీ, ధరనేష్, డిష్ అప్పాజీ, ఓబయ్య, మాజీ ఎంపీటీసీ పురుషోత్తం, ఇతర గ్రామ ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని దిగ్విజయంగా చేశారు, ఈ కార్యక్రమంలో అధ్యక్షులు హేమలత మేడం మాట్లాడుతూ విద్యార్థులు సేవాభావం అలవర్చుకోవాలని కొనియాడారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఇర్షాద్ మహమ్మద్ మండల ఎడ్యుకేషన్ ఆఫీసర్ మాట్లాడుతూ విద్యార్థులకు ఎన్ఎస్ఎస్ ఎన్సిసి ఇవి భవిష్యత్తులో ఉన్నత విద్యకు మరియు ఉద్యోగానికి సహాయపడతారని కావున విద్యార్థులు అలవర్చుకుని బాగా మెలగాలని తెలియజేశారు. జి బసవరాజ్ గారు మాట్లాడుతూ విద్యార్థులు గ్రామంలో ఉన్న ప్రజలని సహకారంతో మంచి విద్యార్థులు గా ఉండి గ్రామ సర్పంచ్ చెప్పినటువంటి పనులను పూర్తి చేసి రాయదుర్గం ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు క్రమశిక్షణ కలిగిన విద్యార్థులని అనిపించుకోవాలని తెలియజేశారు, ఇంచార్జ్ ప్రధాన చార్యులు డాక్టర్ పి నగేష్ గారు మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ కార్యక్రమం 1969లో ప్రారంభించడం జరిగింది ఇది విద్యార్థులు ఒక చదువుతోపాటు సమాజ సేవ కూడా అలవర్చుకొని బావి భారత పౌరులుగా మెలగాలని కొనియాడారు. ఈ కార్యక్రమంలో భూప సముద్రం రోడ్డు ఇరుపక్కల గడ్డిని పిచ్చి మొక్కల్ని ముండ్లకంపల్లి తొలగించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీనియర్ అధ్యాపకులు కే వీరేష్, డి శ్రీనివాసులు డాక్టర్ మరియు ఎన్ఎస్ఎస్ పీవో జి ఓబులేష్ గారు మరియు విద్యార్థులు పాల్గొనడం జరిగింది

## బి. పేడ్ 3,4 సెమిస్టర్ లను త్వరితగతన నిర్వహించాలి : ఏఐవైఎఫ్



రాయదుర్గం, అక్టోబర్ 27 (అనంత ప్రభ)

అనంతపురం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏఐవైఎఫ్ నాయకులు బి పెడ్ 3,4 సెమిస్టర్ లను నిర్వహించాలని డిఆర్ఓ గారికి వినతి పత్రం అందజేయడం జరిగింది.

ఏఐవైఎఫ్ అనంతపురం జిల్లా అధ్యక్షులు కొత్రేష్ మాట్లాడుతూ

శ్రీకృష్ణదేవరాయ యూనివర్సిటీ పరిధిలో పెండింగ్‌లో ఉన్న 2024%-%2026 బి.పెడ్ రెండవ సంవత్సరం 3వ, 4వ సెమిస్టర్ పరీక్షలను తక్షణమే నిర్వహించాలి. 2024%-%2026 బ్యాచ్‌కు చెందిన బి.పెడ్ (బ్యాచిలర్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్) విద్యార్థులు 3వ, 4వ సెమిస్టర్ పరీక్షలు(శ్రీకృష్ణదేవరాయ యూనివర్సిటీ ద్వారా నిర్వహించకపోవడం కారణంగా తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వీరి డీఎస్సీ అర్హత కోసం, ఈ సెమిస్టర్ పరీక్షలు తప్పనిసరిగా ఉండాలి. ప్రస్తుతం పరీక్షలు జరగకపోవడం వల్ల విద్యార్థులు 2026లో వచ్చే కొత్త డీఎస్సీ నోటిఫికేషన్ కోసం అర్హత సాధించలేని పరిస్థితి ఏర్పడింది.

ఇప్పటికే ఆదికవి నన్నయ యూనివర్సిటీ విక్రమ సింహ యూనివర్సిటీ. పరీక్ష తేదీలతో సహా ప్రకటించినప్పటికీ, కానీ శ్రీకృష్ణదేవరాయ యూనివర్సిటీ పరిధిలో ఇప్పటివరకు ఎలాంటి సమాచారం అందించబడలేదు. ఈ ఆలస్యం కొనసాగితే, విద్యార్థుల విద్యా మరియు వృత్తి భవిష్యత్తు ప్రమాదంలో పడే అవకాశం ఉంది.

అందువల్ల, శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయ పాలకమండలి పై తక్షణ చర్యలు తీసుకుని, 3వ, 4వ సెమిస్టర్ పరీక్షలను వేగంగా నిర్వహించేలా చూడాలని జిల్లా డిఆర్ఓ.గారికి తెలియజేయడం జరిగింది. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచి, శ్రీకృష్ణదేవరాయ యూనివర్సిటీ పై తక్షణం ఒత్తిడి తేవాలని కోరుతున్నాం. అదేవిధంగా ఈ సమస్యపై తాడిపత్రి నారాయణ బి పెడ్ కళాశాల విద్యార్థులు మరియు ఫెయిల్ అయిన వారు ఎగ్జామ్స్ తొందరగా నిర్వహించాలని ఎస్కేయూ కి తెలియజేస్తాము అని ప్రిన్సిపాల్ కి తెలియజేస్తే ఎవ=ైనా సరే ఎస్కేయూ దగ్గరికి వెళితే వారిని ప్రాక్టికల్స్ లో ఫెయిల్ చేస్తాం. మీరు వెళితే పరీక్షలు ఇంక లేట్ గా 3నెలలు తరువాత నిర్వహిస్తాం దానివల్ల మీరే ఇబ్బంది పడతారు. నన్ను ఏమైనా అడిగార పోనీ నా కళాశాల సంతకం ఏమైనా తీసుకున్నార అన్ని విద్యార్థులను బెదిరిస్తు. ఆయా కళాశాలలో ఉన్న సమస్యలను ఎవరైనా ప్రశ్నిస్తే వారు రెగ్యులర్ విద్యార్థులైన వాళ్లని ప్రాక్టికల్స్ లో ఫెయిల్ చేస్తున్నాడు. విద్యార్థులు అడిగితే మిమ్మల్ని అనుకోలేదు వేరే వాళ్ళని అనుకున్నామని. ఇంకోసారి పొరపాటు జరగదని సింపుల్గా విద్యార్థులకు సమాధానం ఇస్తున్నాడు. ఇప్పటికే ప్రాక్టికల్స్ లో ఫెయిల్ అయ్యి మొన్న డీఎస్సీలో ఉద్యోగం వచ్చిన పొందలేకపోయి కొంతమంది ఆత్మహత్య ప్రయత్నం కూడా చేశారు. కానీ ప్రిన్సిపాల్ కు మాత్రం. తాను చెప్పిందే జరగాలి తానే ఒక ఎస్కేయూ పాలకమండలి లాగ విద్యార్థుల పాస్ అండ్ ఫెయిల్ వారు ఈరోజు ఎస్కేయూ దగ్గర తమ గోడును వెళ్ళబుచుకుందామని వచ్చే వారిని కూడా భయభ్రాంతులకు గురిచేసి వారిని రానివ్వకుండా చేయడం కూడా జరిగింది. పరీక్షలు మూడు నెలలకు ఒకసారి సెమిస్టర్ నిర్వహించే పద్ధతి ఉంటే. ఎస్కేయూ వారు ఎనిమిది నెలలైన ఎగ్జామ్స్ నిర్వహించకపోవడం ఏంటని అడుగుతున్నాం. దానివల్ల విద్యార్థులు భవిష్యత్తు ఎంత నష్టపోతుందో ఎస్కేయూ వారికీ పట్టడం లేద ఆ ప్రిన్సిపల్ కు మాత్రం చీమకుట్టినట్టుగా కూడ లేదు. పోయిన బి పేడ్ ఎగ్జామ్స్ త్వరగా నిర్వహించి ఉంటే డీఎస్సీ వ్రాసుకునే అవకాశం వెసులుబాటు ఉండేది. వీరి నియంతృత్వ పోకడల వల్ల విద్యార్థుల భవిష్యత్తును నాశనం చేస్తున్నారు. మీ వైఖరిని మార్చుకోకపోతే అనుబంధ విద్యార్థి సంఘాలను కలుపుకొని పెద్ద ఎత్తున ఉద్యమాలు చేయడానికి శ్రీకారం చూడతాం అన్ని ఈ సందర్భంగా ఉన్నత అధికారులకు హెచ్చరిక చేస్తున్నము. అనంతరం బి.పేడ్ ఫెయిల్ అయినవారు విద్యార్థుల సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అనంతపురం డిఆర్ఓ గారికి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఏఐవైఎఫ్ అనంతపురం జిల్లా కోశాధికారి శ్రీనివాసులు అనంతపురం జిల్లా ఉపాధ్యక్షులు దేవ నగర నాయకులు సురేంద్ర మహేష్ అశోక్ తదితరులు పాల్గొన్నారు

## మోకాళ్ళ లోతు గుంతల మయమైన రోడ్డు పట్టించుకోని ఆర్ అండ్ బి అధికారులు



ఉరవకొండ, అక్టోబర్ 27 (అనంత ప్రభ)

కళ్యాణదుర్గం ప్రధాన రహదారి పెద్దపెద్ద గుంతలతో వాహనదారులు నానా అవస్థలు పడుతూ ఇబ్బందులకు గురి అవుతున్నారు. ఏమాత్రం పొరపాటు జరిగిన ప్రమాదం పెద్ద ఎత్తున జరిగే విధంగా మోకాళ్ళ లోతు గుంతలు ఏర్పడ్డాయి. ఈ రోడ్డులో నిత్యం ఆర్టీసీ బస్సులు ప్రైవేట్ స్కూల్ బస్సులు మోటార్ సైకిల్ ప్రైవేట్ వాహనాలు నిత్యం పెద్ద ఎత్తున రవాణా జరుగుతూ ఉంది, ఇటు ఉరవకొండ నియోజకవర్గం నుండి కళ్యాణ్ దుర్గం నియోజకవర్గం ముఖ్య రహదారిగా ఆర్ అండ్ బి అధికారులు ఏర్పాటు చేశారు. అయితే ఈ రోడ్డు మరమ్మతలకు నోచుకోకుండా పెద్దపెద్ద గుంతలతో రహదారిలో ప్రయాణించే వాహన చోదకులకు ఇబ్బందులు కలుగుతున్నాయి. అధికారులకు మాత్రం చూసి చూడనట్టు వ్యవహరిస్తూ కాలం పప్పం గడుపుతున్నారు. ఈ రోడ్డును విస్తరణగా ఏర్పాటు చేసి ప్రయాణికులకు సౌకర్యం కల్పించాలని ఆయా గ్రామాల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## 2వ డివిజన్ ప్రజా సమస్యలు పరిష్కరించుటలో మున్సిపల్ కమిషనర్ నిర్లక్ష్య వైఖరిని వీడాలి.

ఉరవకొండ, అక్టోబర్ 27 (అనంత ప్రభ)

అనంతపురం నగరపాలక సంస్థ నందు సోమవారం జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో డిప్యూటీ కమీషనర్ డాక్టర్ పావని ను ప్రభుత్వ జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు యం.యం.డి.ఇమామ్ కలిసి 2వ డివిజన్ లో ఉన్న సమస్యలు పరిష్కరించాలని వినతి పత్రం అందజేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగరంలోని 2వ డివిజన్ పరిధిలో ఉన్న స్థానిక యన్.టి.ఆర్ మార్గ్ లో ప్రతి రోజు పొట్ట కూటికోసం పనుల చేసు కుంటూ ప్రజల రాకపోకలు పెద్ద ఎత్తున జరుగుతుంటాయి. ఇలాంటి రోడ్డుకు ప్రక్కన స్కూల్స్, హాస్టల్, ప్రార్థన మందిరాల కు దగ్గర్లో రోడ్డు పై స్పీడ్ బ్రేకర్లు లేకపోవడం, పెద్ద పెద్ద వాహనాలను ఎప్పుడూ నిలిపి ఉండటం, ఆవులు, కుక్కలు గుంపులుగా రోడ్డు పై అడ్డంగా కూర్చోవడం, రోడ్లపై చెత్త చెదారం పడి వుండటం వలన భాగ్యనగర్, అరవేటి నగర్, బిందెల కాలనీ, వినాయక నగర్ వీధుల నుండి వచ్చే ద్విచక్ర వాహన దారులకు, పాదాచారులకు నిత్యం ప్రమాదాలకు గురి అవుతున్నారు. అదేవిధంగా సీజనల్ వ్యాధులను దృష్టిలో ఉంచుకుని పారిశుద్ధ్య పనులు, కాలువలను శుభ్రపరచడం చెత్త,



చెదారాన్ని తొలగించడం, దోమల బెడదతో నిత్యం విష జ్వరాలతో అనారోగ్యాలకు గురి అవుతున్న ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఫాగింగ్, బ్లీచింగ్ చేయాలని తెలిపారు.

ఈ విషయం పై నగరపాలక సంస్థ మున్సిపల్ కమిషనర్ బాలస్వామి కు గత 6 నెలలుగా ఎన్నిసార్లు ఫిర్యాదులు చేసిన పొంతన లేని మాటలతో సచివాలయ కార్యదర్శి తో సహా కాలయాపన చేస్తున్నారే తప్ప ప్రజలను పట్టించుకునే పరిస్థితి లేదన్నారు. ఇకనైనా నిర్లక్ష్యం వీడి ప్రజా సమస్యలను పరిష్కార మార్గం చూపే దశలో ప్రత్యేక చొరవ చూపాలని డిప్యూటి కమిషనర్ డాక్టర్ పావని ను ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో అబ్దుల్, మహేష్, భాష తదితరులు పాల్గొన్నారు.

## రాజకీయ 'గండం': ఆమిద్యాలలో వెలుగని వీధి దీపం అంధకారంలో కాలనీ వాసులు

ఉరవకొండ, అక్టోబర్ 27 (అనంత ప్రభ)

ఉరవకొండ ప్రాంతంలోని ఆమిద్యాల గ్రామంలో ఒక వీధి దీపం కథ రాజకీయ పంతాలకు, అధికారుల నిర్లక్ష్యానికి నిలువుటద్దంగా మారింది. ఏళ్ల తరబడి విన్నవించినా, గ్రామంలోని ప్రధాన కూడలిలో ఉన్న వీధి దీపం వెలగకపోవడంపై స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు., విద్యుత్ స్తంభం ఉన్నప్పటికీ, ఆ ప్రాంతంలో లైటు సౌకర్యం లేకపోవడం లేదా దెబ్బతిన్న లైటును సరి చేయకపోవడం స్పష్టమవుతోంది.

ఒకరిపై ఒకరు నెపం: "దీపానికి గ్రహణం"

గ్రామంలో ప్రధాన కూడలిలో ఉన్న ఈ వీధి దీపం వెలగకపోవడం వెనుక స్థానిక రాజకీయ 'గండం' దాగి ఉందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

జవాబుదారీ లేని వైనం: లైటు విషయంలో సర్పంచ్‌ను అడిగితే, ఆయన లైన్‌మెన్‌పై నెపం నెడుతున్నారు. అదే లైన్‌మెన్‌ను అడిగితే, ఆయన సర్పంచ్ వైపు చూపిస్తున్నారు. ఇలా ఒకరిపై ఒకరు వేలు చూపించుకుంటూ పోతున్నారే తప్ప, లైటు మాత్రం వెలగడం లేదు.

అధికారుల భయం: "ఈ వీధి దీపం బిగిస్తే మా విధులకు ఇబ్బందులు కలుగుతాయేమో" అనే అసాధారణ భయంతోనే లైటును బిగించడానికి లేదా రిపేర్ చేయడానికి అధికారులు ముందుకు రావడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు.

పాములు, తేళ్ల భయం.. అంధకారంలో కాలనీ

వీధి దీపం లేకపోవడంతో ఆమిద్యాల కాలనీ ప్రాంతం రాత్రి వేళల్లో పూర్తిగా అంధకారంగా మారుతోంది. ఈ చీకటి కారణంగా కాలనీ వాసులు అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు:

విషపురుగుల బెడద: చీకటిని ఆసరాగా చేసుకొని పాములు, తేళ్లు వంటి ఇతర విషపురుగులు సంచరిస్తుండటంతో స్థానికులు, ముఖ్యంగా పిల్లలు భయాందోళన చెందుతున్నారు.


ప్రయాణ కష్టాలు: రాత్రి వేళల్లో రాకపోకలు కష్టంగా మారి, ఏమాత్రం అజాగ్రత్తగా ఉన్నా ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది.

ప్రజల డిమాండ్

సంవత్సరాలు గడుస్తున్నా పట్టించుకోని అధికారుల ధోరణి మారాలి" అని ఆమిద్యాల గ్రామ ప్రజలు గట్టిగా డిమాండ్ చేస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు దయచేసి స్పందించి, వెంటనే ఈ వీధి దీపాన్ని ఏర్పాటు చేయాలని లేదా రిపేరు చేయించి, వెలిగేలా చూడాలని కోరుతున్నారు

## 250 ఏళ్ల కంపెనీకి బ్రాండ్ అంబాసిడర్‌గా శ్రీలీల.. రెమ్యునరేషన్ ఎన్ని కోట్లంటే?





కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వానికి చెందిన మైసూర్ శాండల్ సోప్‌కు స్టార్ హీరోయిన్ తమన్నా భాటియాను బ్రాండ్ అంబాసిడర్‌గా నియమించడంపై కన్నడ సీమ రగిలిపోతోన్న సంగతి తెలిసిందే. దాదాపు 6.2 కోట్ల పారితోషికంతో తమన్నాకు ఈ బాధ్యతను కట్టబెట్టింది సిద్ధరామయ్య ప్రభుత్వం. అయితే కర్ణాటకలో ఎంతో మంది ప్రముఖులు, ప్రతిభావంతులు ఉండగా పరాయి రాష్ట్రానికి చెందిన నటిని మైసూర్ శాండల్‌కు బ్రాండ్ అంబాసిడర్‌గా నియమించడం వివాదానికి దారి తీసింది. కర్ణాటక సంఘాలు, పార్టీలు, ప్రముఖులు ప్రభుత్వ తీరును తప్పుబడుతున్నారు. ఈ క్రమంలో కర్ణాటకకి చెందిన యువ కథానాయిక శ్రీలీల అదిరిపోయే ఆఫర్ అందుకున్నారు. ఈ వివరాల్లోకి వెళితే..

చేతినిండా సినిమాలతో శ్రీలీల బిజీ ప్రస్తుతం టాలీవుడ్‌లో బిజీగా ఉన్న హీరోయిన్ ఎవరంటే ఖచ్చితంగా వినిపించే పేరు శ్రీలీల. ధమాకాతో లైమ్ లైట్‌లోకి వచ్చిన ఈ ముద్దుగుమ్మ ఆ తర్వాత భగవంత్ కేసరి, గుంటూరు కారం వంటి భారీ బడ్జెట్ సినిమాల్లో అవకాశాలు దక్కించుకుంది. ఇక పుష్ప 2లో కిస్సిక్ సాంగ్‌తో దేశాన్ని ఊపేసి నేషనల్ వైడ్ పాపులర్ అయ్యింది. అందం, అభినయం, డ్యాన్స్‌తో క్రేజీ ఆఫర్లు పట్టేస్తోంది. చాలా చిన్న వయసులోనే బాలీవుడ్ ఆఫర్ కూడా అందుకోవడంతో శ్రీలీల అదృష్టంపై సీనియర్ హీరోయిన్లు, అప్ కమింగ్ హీరోయిన్లు అసూయ పడుతున్నారు. ఏళ్లుగా నిరీక్షిస్తున్న తమ వల్ల కానిది శ్రీలీల ఈజీగా సాధిస్తోందని కుళ్లుకుంటున్నారు.

ఆషికి 3తో బాలీవుడ్‌లోకి బాలీవుడ్ స్టార్ హీరో కార్తీక్ ఆర్యన్ సరసన ఆషికి 3 అనే సినిమా ద్వారా బాలీవుడ్‌లో అడుగుపెడుతున్నారు శ్రీలీల. అనురాగ్ బసు ఈ చిత్రానికి దర్శకుడు. దీపావళి కానుకగా ఈ సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని మేకర్స్ భావిస్తున్నారు. దీనిలో భాగంగా శరవేగంగా సినిమాను పరుగులు పెట్టిస్తున్నాడు అనురాగ్. అయితే అషికి 3 ఇంకా సెట్స్ మీద ఉండగానే శ్రీలీల హిందీలో మరో ఆఫర్ అందుకున్నట్లుగా వార్తలు వస్తున్నాయి. మరో స్టార్ హీరో సిద్ధార్థ్ మల్హోత్రా సరసన శ్రీలీల ఆడిపడనుందట. ఆనంద్ ఎల్ రాయ్ ఈ సినిమాను నిర్మిస్తుండగా.. రాజ్ సాండియాలా దర్శకత్వం వహిస్తారని బీటౌన్ టాక్. అయితే దీనిపై అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది. ఇక తెలుగులో జూనియర్, మాస్ జాతర, లెనిన్, తమిళంలో పరాశక్తి సినిమాలలో శ్రీలీల నటిస్తున్నారు.

టాప్ బ్రాండ్స్‌కు అంబాసిడర్‌గా సినిమా హిట్, ఫ్లాపులతో సంబంధం లేకుండా శ్రీలీల వరుస అవకాశాలు అందుకుంటున్నారు. ఇక బ్రాండ్ అండార్స్‌మెంట్స్‌తోనూ ఈ ముద్దుగుమ్మ భారీగా సంపాదిస్తోందట. న్యాడ్ స్కిన్ కేర్, అమృత గ్రూప్, ప్రెస్టా వుమెన్స్ వేర్, నీరూస్ తదితర బ్రాండ్స్‌కు శ్రీలీల అంబాసిడర్‌గా వ్యవహరిస్తున్నారు. తాజాగా శ్రీలీల అండార్స్‌మెంట్స్ కెరీర్‌లోనే మైల్ స్టోన్ అనదగ్గ ఆఫర్ వచ్చింది.

శ్రీలీలతో యూకే కంపెనీ డీల్ పర్సనల్ కేర్, కాస్మొటిక్స్, ఫ్రాగ్‌రెన్సెస్ విభాగంలో ప్రపంచంలోని అగ్రగామి సంస్థల్లో ఒకటైన యార్డ్లే లండన్‌కు బ్రాండ్ అంబాసిడర్‌గా ఎంపికయ్యారు. లండన్ కేంద్రంగా పనిచేస్తున్న ఈ కంపెనీకి దాదాపు 255 ఏళ్ల చరిత్ర ఉండగా.. ప్రపంచంలోని అత్యంత పురాతన కంపెనీల్లో ఒకటిగా యార్డ్లేకు పేరుంది. 2009లో యార్డ్లేను భారత కార్పోరేట్ దిగ్గజం విప్రో ఎంటర్‌ప్రైజెస్ కొనుగోలు చేసింది. ఇంతటి చరిత్ర కలిగిన ఈ సంస్థలోని ఫ్రాగ్‌రెన్సెస్ విభాగానికి గాను భారత్‌లో శ్రీలీల ప్రమోట్ చేయనుండటం విశేషం.

పారితోషికం ఎంతంటే? అయితే ఇందుకు గాను శ్రీలీల ఎంత మొత్తంలో పారితోషికం అందుకుంటున్నారన్నది తెలియరాలేదు. ప్రస్తుతం బ్రాండ్ ప్రమోషనింగ్ కోసం రూ.50 లక్షల నుంచి రూ.75 లక్షల మధ్య శ్రీలీల ఛార్జ్ చేస్తుండటంతో ఇది కూడా అదే స్థాయిలో లేదా ఆపైనా ఉండే అవకాశం ఉందని ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. యార్డ్లే నుంచి శ్రీలీల పారితోషికంగా ఎంత మొత్తం వసూలు చేస్తున్నారనే దానిపై త్వరలోనే మరిన్ని వివరాలు తెలిసే అవకాశం ఉంది.

## అనంత ప్రభ సినిమా

## చిరంజీవికి అలా.. బాలయ్యకు ఇలానా? అల్లు అరవింద్‌నే అడగండి..



మెగా ఫ్యామిలీ, అల్లు కుటుంబానికి మధ్య విభేదాలు తారాస్థాయికి చేరుకొన్నాయనే విషయాల గురించి మీడియాలో ఎక్కువగా చర్చ జరుగుతున్నది. ఈ రెండు కుటుంబాలు నర్మగర్భంగా మాట్లాడే తీరు ఆ వివాదాస్పద అంశానికి బలం చేకూరేలా కనిపిస్తుంటుంది. అయితే సాధారణ ప్రజలకు ఆ కుటుంబాల మధ్య గతంలో ఉన్న సఖ్యత, బంధాలు లేవనే అపోహ మాత్రం ఏర్పడింది. అయితే ఈ విషయాలపై రెండు కుటుంబాలకు ఆప్తుడైన తండేల్ నిర్మాత బన్నీ వాసు వెల్లడించిన వివరాల్లోకి వెళితే..

ఇటీవల కాలంలో అల్లు ఫ్యామిలీకి నందమూరి బాలకృష్ణ అత్యంత చేర-ువైనట్టు బయట వాళ్లకే కాకుండా సినిమా వర్గాలకు అనిపిస్తుంది. అయితే ఈ క్రమంలో బాలయ్యకు పద్మభూషణ్ అవార్డు రావడంపై అన్ని వర్గాల నుంచి స్పందన వ్యక్తమైంది. అయితే సినీ పరిశ్రమ ఈ సందర్భాన్ని పు-రస్కరించుకొని భారీ సమావేశాన్ని ఏర్పాటు చేసి.. ఆయనకు సన్మానం చేయాలనే ఆలోచనలో సినిమా పరిశ్రమ ఉందనే వార్త ఫిలిం నగర్‌లో చక్కర్లు కొడుతున్నది.

అయితే బన్నీ వాసును ఈ విషయంపై మెగాస్టార్ చిరంజీవికి పద్మభూషణ్ వస్తే ఎలాంటి సన్మానం చేయలేదు. మెగా హీరోలు, మెగా కుటుంబం పెద్దది అనే ఫీలింగ్ ఇండస్ట్రీలో ఉంది. ఆ సన్మాన కార్యక్రమాన్ని ఎందుకు నిర్వహించలేదని మీడియా అడిగిన ఓ ప్రశ్నకు ఆయన సరైన రీతిలో స్పందించారు.

పద్మ భూషణ్ అవార్డు అందుకొన్నందుకు చిరంజీవికి సన్మానం చేయకపోవడం.. బాలకృష్ణకు చేయాలనే ప్లాన్ చేయడం లాంటి విషయాలను అరవింద్ గారి లాంటి పెద్ద వాళ్లను అడిగితే బాగుంటుంది. అది చాలా పెద్ద విషయం. నా వయసుకు, నా స్థాయికి మాట్లాడే విషయం కాదు. అరవింద్ గారినే అడిగితే మంచింది. ఈ పరిస్థితుల్లో నేను ఏం మాట్లాడినా బాగుండదు. ఆ విషయం గురించి నేను మాట్లాడితే కరెక్ట్ కాదు అంటూ బన్నీ వాసు తప్పించుకొన్నారు.

నంద్యాల వివాదం తర్వాత నాకు, పవన్ కల్యాణ్‌కు మధ్య గ్యాప్ వచ్చిందనే విషయం సరికాదు. అందులో వాస్తవం లేదు. పవన్ కల్యాణ్ మెచ్యూరిటీ లెవెల్స్ వేరేగా ఉంటాయి. ఆయన ఇలాంటి విషయాలను మనసులో పెట్టుకోని చూడరు. ఎవరు ఏం చేస్తున్నారు? ఎవరు ఎలాంటి వారు? అనేది ఆయనకు ఫుల్లుగా క్లారిటీ ఉంది. నా విషయంలో ఆయన బన్నీతో కలిపి చూడరు. పార్టీకి ఏం చేస్తున్నాను? పార్టీ కోసం ఎలా ఉంటున్నారనేది ఆయన చూస్తారు అని బన్నీ వాసు వివరణ ఇచ్చారు.

## మహేష్ బాబు వదిలేసిన 1800 కోట్ల సినిమా.. థియేటర్లు బద్దలయ్యేవి.. ఆ మూవీ ఏంటంటే?





సూపర్ స్టార్ మహేష్ బాబు ప్రస్తుతం ఇండియాస్ బిగ్గెస్ట్ డైరెక్టర్ ఎస్ఎస్ రాజమౌళి దర్శకత్వంలో నటిస్తున్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం హైదరాబాద్ లోనే మూడవ షెడ్యూల్ జరుగుతోంది. చిత్రీకరణ విషయంలో మాత్రం జక్కన్న ఎస్. ఎస్. ఎం.బి 29 సినిమాను శరవేగంగా కొనసాగిస్తున్నారు. బాలీవుడ్ స్టార్ బ్యూటీ ప్రియాంక చోప్రా హీరోయిన్ గా నటిస్తున్న విషయం తెలిసిందే. మలయాళం సూపర్ స్టార్ పృథ్వీరాజ్ సుకుమారన్ కీలక పాత్రలో నటిస-ున్నారని తెలుస్తోంది. ఇదిలా ఉంటే మహేష్ బాబు చివరిగా గుంటూరు కారం చిత్రంతో ప్రేక్షకులను అలరించిన సంగతి తెలిసిందే. అది సూపర్ స్టార్ మహేష్ బాబు ఇప్పటివరకు రెగ్యులర్ క్యారెక్టర్లలోనే నటిస్తూ వచ్చారు. కానీ అభిమానులు మాత్రం ఆయనను పవర్ఫుల్ రోల్స్ లో చూడాలని ఎంతగానో ఆశిస్తున్నారు. ఈ క్రమంలోనే మహేష్ బాబు వదిలే-సుకున్న 1870 కోట్ల సినిమా గురించి తాజాగా న్యూస్ బయటకు వచ్చింది. ఆ సినిమా చేసి ఉంటే మాత్రం మహేష్ బాబు ఇండియా ను షేక్ చేసే వారిని సినీ ప్రముఖులు అభిప్రాయపడుతున్నారు.

ఇంతకీ ఆ సినిమా ఏంటో తెలిస్తే అందరూ షాక్ అవ్వాల్సిందే. క్రియేటివ్ డైరెక్టర్ సుకుమార్, ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ కాంబినేషన్లో వచ్చిన పుష్ప చిత్రమే కావడం విశేషం. అయితే ఈ సినిమాకు మొదట హీరోగా మహేష్ బాబు అని అనుకున్నట్టుగా ఇప్పుడు తెలుస్తోంది. కానీ మహేష్ బాబు ఆ సినిమాలు వదులుకోవడంతో అల్లు అర్జున్ వద్దకు వెళ్లిందని ఫిల్మ్ సర్కిల్స్ లో గుసగుసలు నడుస్తున్నాయి. ఇక అల్లు అర్జున్ టెర్రిఫిక్ పెర్ఫార్మెన్స్ తో పుష్ప, పుష్ప 2 చిత్రాలు ఎంతటి సెన్సేషన్ క్రియేట్ చేశాయో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు.

రీసెంట్ గా వచ్చిన పుష్ప 2 చిత్రం ఏకంగా బాక్సాఫీస్ రికార్డులను తిరగరాసింది. 1870 కోట్లు గ్రాస్ కలెక్ట్ చేసి ఇండియాలోనే హైయెస్ట్ గ్రాస్ కలెక్ట్ చేసిన రెండవ సినిమాగా రికార్డు సెట్ చేసింది. బాహుబలి 2 సాధించిన బాక్సాఫీస్ కలెక్షన్లు 1810 కోట్లను దాటేసి మరి ఈ రికార్డును సెట్ చేయడం సెన్సేషన్ గా మారింది. మన వైపు అల్లు అర్జున్ కు పుష్ప పాత్రలో నటించినందుకు ఏకంగా బెస్ట్ యాక్టర్ విభాగంలో నేషనల్ అవార్డు వరించిన సంగతి తెలిసిందే. ఇక నెక్స్ట్ పుష్ప 3 కూడా రాబోతుంది. ఆ పార్ట్ లో విజయ్ దేవరకొండ నటిస్తారని తెలుస్తోంది.

అయితే ఇంతటి సెన్సేషన్ క్రియేట్ చేసిన పుష్ప చిత్రాన్ని మహేష్ బాబు ఎందుకు వదులుకున్నారా అన్నది ఇప్పుడు మిలియన్ డాలర్ క్వశ్చన్ గా మారింది. అయితే పుష్ప చిత్రం ప్రారంభానికి ముందు మహేష్ బాబు ఇంట్లో వరుసగా విషాదాలు నెలకొనడం, గుంటూరు కారం చిత్రం తర్వాత ఎస్ఎస్ రాజమౌళి తో సినిమాకు కమిట్ అవ్వడమే కారణం అని తెలుస్తుంది. ఇక పుష్ప చిత్రమే కాదు, శంభాజీ మహారాజ్ జీవిత కథతో వచ్చిన చావా చిత్రాన్ని కూడా మహేష్ బాబు వదిలేసారంట. ఈ హిస్టారికల్ ఫిలిం లో మహేష్ బాబు నటించిన మాత్రం మరింత బీభత్సం సృష్టించే వారిని ఫ్యాన్స్ అభిప్రాయపడ్డారు. ఇలా తన ముందుకు వచ్చిన రెండు బ్లాక్ బస్టర్ మూవీస్ ను మహేష్ బాబు వదులుకోవడం ఆసక్తికరంగా మారింది. ఎస్. ఎస్. ఎం.బి 29 తో మాత్రం ఇండియన్ బాక్సాఫీస్ రికార్డులను చెల్లాచెదురు చేస్తారని ఫ్యాన్స్ నమ్ముతున్నారు. ఆ ప్రాజెక్టుకు మార్కెట్లోనూ భారీ డిమాండ్ ఉండింది.

PRINTED, PUBLISHED & and OWNED by T VIJAYANAND, And PRINTED at M/S JBN PUBLICATIONS, # 2/381-A - RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. Published at M/S JBN PUBLICATIONS, # 2/381-A, RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. PIN - 515411. Editor T VIJAYANAND, RNI NO: APTEL/2015/72694. Cell : 8886090199. E-mail ID : ananthaprabha@gmail.com